నీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- అధికారులను ఆదేశించిన ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్
- నియోజకవర్గంలోని వడ్డెరబస్తీ, పోచమ్మ బస్తీల్లో పర్యటించిన ఎమ్మెల్యే
- త్వరితగతిన సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచన


పోచమ్మ బస్తీలో స్థానికులతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకుంటున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, మే 6: ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్ వడ్డెరబస్తీ, పోచమ్మ బస్తీల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మంగళవారం పర్యటించి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. బస్తీవాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, కలుషిత మంచినీటి సమస్యలను తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పాత డ్రైనేజీ, మంచినీటి పైపులైన్లను మార్చివేసి కలుషిత మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ ఎలాంటి సమస్యలు లేకుండా తాగునీటిని అందజేశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకకు అన్ని సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ పార్టీ నేతలు మర్చిపోయి వింతగా ప్రవర్తిస్తున్నారని ఆయన అన్నారు. హామీలు అమలు చేయకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు ముఠా జైసింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ చిట్టి, అస్లాం, నేత శీను, మాధవ్, అబ్బుబాయ్, కిషోర్, ఖలీల్, యూనిస్, రాజు, శీను, వెంకటేష్, చాంద్‌భాయ్, ఆబేద్, ముక్రం, శేషు, సాయి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఓయూ ఫిజిక్స్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ ప్రసాద్

నియామక పత్రాన్ని అందుకుంటున్న ప్రొఫెసర్ ప్రసాద్

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం హెడ్‌గా ప్రొఫెసర్ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. నియామక పత్రాన్ని ఓయూ వీసీ చేతుల మీదుగా ప్రొఫెసర్ ప్రసాద్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు, అధికారులు, పరిశోధిక విద్యార్థులు అభినందించారు.

ఎంపీఈడీ పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంపీఈడీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీఈడీ మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవాలని సూచించారు.

జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే

కాప్రా, మే 6: జీహెచ్ఎంసీ నూతన కమిషనర్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు స్వీకరించిన కర్ణన్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కలిసారు. నియోజకవర్గానికి సంబంధించి పలు విషయాలపై మాట్లాడారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు ప్రవీణ్, నాగేశ్వర్ రావు, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ సన్నిధిలో తలసాని దంపతులు

బల్కంపేట ఎల్లమ్మ దేవాలయంలో బీఆర్ఎస్ శ్రేణులతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

అమీర్‌పేట్, మే 6: తమ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సనతనగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసాయాదవ్ దంపతులు బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని మంగళవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. మంగళవారం కటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ఎమ్మెల్యే తలసాని, స్వర్ణ దంపతులకు ఆలయ ఈవో బి.కృష్ణ స్వాగతం పలికారు. అమ్మవారి మూలవిరాట్‌కు పూజలు నిర్వహించిన అనంతరం పండితులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు పలికి ప్రసాదం, శేషవస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, బీఆర్ఎస్ నాయకులు హనుమంతరావు, గుడిగె శ్రీనివాస్‌యాదవ్ తలసాని దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మహంకాళి అమ్మవారి సేవలో..

బేగంపేట్: సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని ఎమ్మెల్యే దంపతులు దర్శించుకున్నారు. ఈవో మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజారులు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు అందజేశారు. మాజీ కార్పొరేటర్లు అత్తిలి మల్లికార్జున్‌గౌడ్, అరుణగౌడ్, రాంగోల్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగులు, ఆంజనేయులు, సతీష్, గణేష్, ఓదెల సత్యనారాయణ, మహేష్‌యాదవ్, చంద్రప్రకాశ్, అరుణ్ భట్, కుమార్‌యాదవ్, అమర్ పాల్గొన్నారు.

శ్మశానవాటికలో వసతుల కల్పనకు కృషి

కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిని కలిసి సమస్యలు వివరిస్తున్న జీఎం అంజయ్య మెమోరియల్ హిందూ శ్మశానవాటిక కమిటీ సభ్యులు

బొల్లారం, మే 6: న్యూబోయిన్‌పల్లి చిన్న తోకట్ట జీఎం అంజయ్య మెమోరియల్ హిందూ శ్మశానవాటికలో వసతుల కల్పనకు కృషి చేస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన జీఎం అంజయ్య మెమోరియల్ హిందూ శ్మశానవాటిక కమిటీ సభ్యులు మంగళవారం మహేశ్వర్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కొండల్‌యాదవ్, కమిటీ ప్రధాన కార్యదర్శి ఎ.విజయ్‌బాబు, సలహాదారుడు ఎం.బాబురావు, వైస్ ప్రెసిడెంట్ టీఎన్ భాస్కరన్, నాగేష్‌యాదవ్, సదానంద్, రాహుల్, కోశాధికారి ముఖేష్‌యాదవ్, యాదగిరి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నాలాల శుద్ధి పనుల పరిశీలన

అడ్డగుట్ట, మే 6: మెట్టుగూడ డివిజన్ పరిధిలోని విజయపురికాలనీలో జరుగుతున్న నాలాల శుద్ధీకరణ పనులను సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం స్థానిక కార్పొరేటర్ రాసూరి సునీత పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత మాట్లాడుతూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆమె అధికారులు సూచించారు. అదేవిధంగా డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నాలాల పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాసురి సునీత

ప్రపంచస్థాయి ఖ్యాతిని ఆర్జించాలి

నృత్య శిక్షణ తీసుకున్న చిన్నారులతో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, మే 6: సంప్రదాయ నృత్య రీతుల్లో విశేష ప్రతిభ చాటుతున్న చిన్నారులు ప్రపంచస్థాయి ఖ్యాతిని ఆర్జించాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. గీతిక కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ నాట్య గురువులు లక్ష్మీకృష్ణ, అనంతకృష్ణ పర్యవేక్షణలో శిక్షణ తీసుకున్న దాదాపు 200 మంది చిన్నారుల నృత్యరూపకాలు వార్షికోత్సవాల్లో హైలైట్‌గా నిలిచాయి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ సంప్రదాయ నృత్య రీతుల్లో శిక్షణతో చిన్నారులు తమలోని ప్రతిభ పాటవాలను ప్రదర్శించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు బహుమతులు అందజేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు అమీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి కూడా పాల్గొన్నారు.

వారాసిగూడ నూతన సీఐని కలిసిన కార్పొరేటర్


వారాసిగూడ సీఐని సన్మానిస్తున్న కార్పొరేటర్ కంది శైలజ, తదితరులు

ఉస్మానియా యూనివర్సిటీ: వారాసిగూడ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన మధుసూదన్‌రెడ్డిని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. అనంతరం మిఠాయి అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మిసెస్ ఇండియా టైటిల్ గెలుచుకున్న ప్రియాంక


ఉదయపూర్‌లో టైటిల్‌ను ప్రియాంక సందూరికి అందజేస్తున్న నిర్వాహకులు

మారేడ్‌పల్లి, ఏప్రిల్ 6: ఉదయపూర్ నగరంలో ఇటీవల జరిగిన మిసెస్ ఇండియా డివా సీజన్-6 గ్రాండ్ ఫినాలేలో చరిత్ర సృష్టించింది ఓల్డ్ బోయిన్‌పల్లికి చెందిన ప్రియాంక సందూరి. డివా బ్యూటీ పేజెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో 32 మందిని ఫైనల్స్‌కు గ్రాండ్ ఫినాలే కోసం ఎంపిక చేశారు. ఫ్యాషన్ షో, టాలెంట్ రౌండ్, నేషనల్ కాస్ట్యూమ్స్, ఇంటర్వ్యూస్ రౌండ్స్ నిర్వహించారు. అన్నింటిలోనూ ప్రియాంక ప్రతిభను కనబర్చారు. ముఖ్యంగా అమ్మవారి వేశాధరణలో పలువురిని ఎంతగానో ఆకట్టుకుంది. మహిళలపై జరుగుతున్న హింసపై నాటక రూపంలో ప్రదర్శించారు. ప్రియాంక లండన్‌లో స్థిరపడ్డారు. జాతీయ టైటిల్ గెలిచిన తొలి దక్షిణ భారతీయ మహిళగా ఆమె నిలిచారు. టైటిల్ గెలుచుకున్న అనంతరం నగరానికి చేరుకున్న ప్రియాంకను తల్లిదండ్రులు అభినందించారు. తెలంగాణ నుంచి ఏకైక మహిళగా తాను పాల్గొన్నానని, ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు.

సిబిల్ స్కోర్ విధానాన్ని విరమించుకోవాలి

చిక్కడపల్లి, మే 6: రాజీవ్ యువ వికాస్ స్కీమ్‌లో సిబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జావీద్ అన్నారు. మంగళవారం నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని రాజీవ్ యువ వికాస్ స్కీమ్ దరఖాస్తు చేసుకోవాలని కోరడంతో రాష్ట్రంలో 16 లక్షల మంది నిరుద్యోగ యువత ముందుకుకొచ్చారని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇప్పుడు కొత్తగా సిబిల్ తప్పకుండా ఉండాలనే నిబంధనలతో లక్షల మంది యువత పథకానికి దూరం అయ్యే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎటువంటి నిబంధనలు పెట్టకుండా అందరికి ఉపాధి కల్పన కోసం స్కీమ్ ద్వారా డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యువకుడు అదృశ్యం

రితీష్ సింగ్ (ఫైల్)

నేరేడ్‌మెట్, మే 6: యువకుడు అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.స్టేషన్ సీఐ సందీప్ కుమార్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బృందావన్ కాలనీ నివాసం ఉంటు న్న రితీష్ సింగ్ (25) మానసిక సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. ఈనెల 5న ఇంటి నుంచి బయటికి వెళ్లాడు. ఈరోజు వరకు తిరిగి రాలేదు. ఆయన కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తామని తెలిపారు.

పారిశుధ్య సమస్యల పరిష్కారానికి కృషి

పారిశుధ్య సమస్యపై సనత్‌నగర్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ లక్ష్మి

అమీర్‌పేట్, మే 6: సనత్‌నగర్ డివిజన్‌లో పడకేసిన పారిశుధ్యంపై వస్తున్న వరుస ఫిర్యాదుల మేరకు మంగళవారం జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోన్ ఏ ఎం ఓ హెచ్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, పారిశుధ్య విభాగం సూపర్వైజర్లు, సిబ్బందితో కలిసి కార్పొరేటర్ కొలను లక్ష్మి మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సనత్‌నగర్ జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో జరిగిన సమావేశంలో సనత్‌నగర్ డివిజన్‌కు చెందిన పలు కాలనీల ప్రతినిధులు తమ సమస్యలను అధికారుల వద్ద ప్రస్తావించారు. ప్రత్యేకించి డీఎన్ఎం కాలనీలో పలు వీధుల్లో కొద్ది నెలలుగా పారిశుధ్య పనులు చురుగ్గా జరగడం లేదంటూ జామా మసీదు జాఫ్రీ అధ్యక్షుడు సయ్యద్ నుమానుద్దీన్ సమావేశంలో ప్రస్తావించారు. మసీదు చుట్టు పక్కల వీధుల్లో పారిశుధ్య పనులు పూర్తిస్థాయిలో జరగడం లేదని, నిర్దిష్ట సమయపాలనతో ఇళ్ల నుంచి చెత్తను సేకరించడం, రోడ్లపై పేరుకుపోతున్న చేతను సకాలంలో తరలించడం వంటి పనులను పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీంతో పాటు కాలనీలోని ఇతర ప్రాంతాలకు సంబంధించి వస్తున్న ఫిర్యాదులపై కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణపై ఏఎంఓహెచ్ ప్రత్యేక దృష్టిని పెట్టాలని, తగ్గుతున్న పారిశుధ్య సిబ్బంది, మూలన పడుతున్న గార్బేజీ వాహనాలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని, అందుబాటులో ఉన్న సిబ్బందితో గార్బేజీ తొలగింపు పనులను సమర్థవంతంగా నిర్వహించేలా సూపర్వైజర్లు బాధ్యత తీసుకోవాలని అన్నారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం

బేగంపేట్, మే 6: అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో జీహెచ్ఎంసీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని కలాసిగూడకు చెందిన ఏబీ వేల్ మురుగన్ ఆరోపించారు. మంగళవారం అయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన పురాతన ఇంటిని కూల్చివేస్తుండగా, తన ఇంటి పక్కనే ఉండే వ్యక్తి అడ్డుకొని పురాతన గోడపై కొత్తగా గోడ నిర్మించారని చెప్పారు. తన గోడను కూల్చాకుండా అడ్డుంటుండటంతో జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశానని చెప్పారు. అధికారులు పరిశీలించి అతనిది అక్రమమేనని తేల్చి కూడా తొలగించకుండా తాత్సరం చేస్తున్నారని ఆరోపించారు. జోనల్ కమిషనర్, ఉప కమిషనర్, టౌన్‌ప్లానింగ్ డీసీపీ అందరిని కలిసి అక్రమ నిర్మాణాలను తొలగించాలని వేడుకున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిఫెన్స్‌లో పనిచేసి పదవి విరమణ పొందిన సీనియర్ సిటిజన్ అయిన తనను అధికారులు ఇలా నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నాగారం మున్సిపల్ డీఈగా సంతోష్

సంతోష్

మేడ్చల్ కలెక్టరేట్, మే 6: నాగారం మున్సిపాలిటీ డీఈగా సంతోష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన డీఈ రఘు ఏసీబీ అధికారులకు పట్టుబడడంతో జీహెచ్ఎంసీలో పని చేస్తు న్న డీఈ సంతోష్ నాగారం మున్సిపాలిటీకి బదిలీపై వచ్చారు. మంగళవారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది డీఈని శాలువాతో సత్కరించారు.

గాంధీనగర్ సీఐని సన్మానించిన బీఆర్ఎస్ నేతలు


గాంధీనగర్ సీఐని సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

బన్సీలాల్‌పేట్, మే 6: గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వచ్చిన నూతన సీఐ ఎన్.బోస్‌కిరణ్, డీఐ సైదేశ్వర్‌ను బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు శాంతికుమార్, దేశపాక శ్రీను, అరుణ్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, రాజేందర్, కుమార్‌యాదవ్, మల్లేష్, శివ, సురేష్, ముక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో భద్రతా చర్యలు చేపట్టాలి

చర్లపల్లి, మే 6: చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో భద్రతా చర్యలు చేపట్టి రైల్వే ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి, చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. టెర్మినల్‌లో ఇటీవల గాలివానకు కూలిపొయిన షెడ్ల మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతూ మంగళవారం ధర్నా నిర్వహించారు. అదేవిధంగా రైల్వేలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, రైల్వేను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరిచే చర్యలను ఆపాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు చంద్రశేఖర్, ప్రసాద్, ఎమ్మెస్ రావు, శరత్‌బాబు, కేవీ చారి, హరిప్రసాద్, రవీందర్‌రెడ్డి, పండయ్య, బాలకృష్ణ, నర్సింహ, గణేశ్, సుబ్రమణ్యం, షణ్ముఖ, జయంత్, సతీష్ పాల్గొన్నారు.

వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సన్మానం


కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, మహిళలు

చిక్కడపల్లి, మే 6: తెలంగాణ స్త్రీ సేవా సంస్థ ఆధ్వర్యంలో మదర్స్ డే పురస్కరించుకొని ఆధ్వర్యంలో మంగళవారం చిక్కడపల్లిలో వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రచయిత్రి డాక్టర్ ముక్తెవి భారతి, ఆంధ్ర మహిళా సభ ఉపాధ్యక్షులు డా.లక్ష్మి సుందరి, ఉత్తమ గాయని స్వరాజ్యలక్ష్మిలను ఘనంగా సత్కరించారు. ఆర్థికంగా అట్టుడుగున ఉన్నవారికి వీల్ చైర్, సైకిల్, చేతి కర్రలు నిత్యావసర సరుకులను అందించారు. అధ్యక్షురాలు హైమావతీ భీమన్న, డాక్టర్ గురజాడ శోభ, డి.హేమలత, సంధ్య, డి.శైలజ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీలో రాంకీ గుత్తాధిపత్యం

చిక్కడపల్లి, మే 6: జీహెచ్ఎంసీలో రాంకీ గుత్తాధిపత్యాన్ని కొనసాగిస్తుందని బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.మల్లేశం మండిపడ్డారు. కార్మిక, ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భాగ్యనగర్ మున్సిపల్ జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ (బీఎంయూ) ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం జవహర్‌నగర్ కమిటీ హాల్లో సమావేశం నిర్వహించారు. బీఎంయూ సంఘటన్ కార్యదర్శి ఎ.శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లేశం, బీఎంఎస్ సీనియర్ నాయకుడు రాంమోహన్‌జీ, బీఎంయూ అధ్యక్షుడు రాజేశ్వర్ హాజరయ్యారు. వారి సమక్షంలో జీహెచ్ఎంసీలో ఇతర యూనియన్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నంద కిషోర్, మల్లికార్జున, దిలీప్‌కుమార్, రామాంజనేయులు, నర్సింగరావు, సత్యనారాయణ, జంగయ్య, అక్బర్, యాదయ్య తదితర నాయకులు తిరిగి బీఎంయూలో చేరారు. బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్.మల్లేశం మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని బీఎంయూ నాయకులకు సూచించారు. ఈ డీఎంచయూ నాయకులు కృష్ణ, సుదర్శన్, జాబ్రి తదితరులు పాల్గొన్నారు.